
ప్రజాశక్తి

శుక్రవారం 24 మే 2024





శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి -ఉలవపాడు :కలెక్టర్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల నిర్వహణలో భాగంగా గురువారం ఉలవపాడు మండలం కష్ణాపురం గ్రామంలో ఉలవపాడు తహశీల్దార్ ఎ.వి.పి చంద్రారెడ్డి, ఎస్ఐ బాజిరెడ్డి సంయుక్తంగా పర్యటన నిర్వహించారు. చంద్రారెడ్డి మాట్లాడుతూ పోలింగ్ అనంతరం ఉన్న ప్రశాంత వాతా వరణాన్ని కౌంటింగ్ సమయంలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల అనంతరం ఎటువంటి విజయోత్సవాలు, ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించ కూడదని సూచించారు.



కౌంటింగ్‌పై పోలీసుల నిఘా..!

సార్వత్రిక ఎన్నికల్లో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఈనెల 13న పోలింగ్ పూర్తి చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోయినా వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య హోరా హోరీగా పోలింగ్ జరిగింది. ఏ ఒక్కపార్టీ ఈజీగా గెలుస్తుందనే విషయం తెలియడం లేదు. తొలి రెండు రోజులు ఎన్‌డిఎ కూటమి విజయం సాధిస్తుందని ప్రచారం చేశారు. సిఎం జగన్ 151 కన్నా ఎక్కువ సీట్లు గెలుస్తామని ప్రకటించారు. అప్పటి నుంచి రెండు పార్టీ విజయం తమదేనంటున్నారు. రాష్ట్రంలో మాచర్ల వ్యవహారం బయటకొచ్చిన తరువాత కౌంటింగ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే నెల 4న కౌంటింగ్ జరుగుతుంది. ఎవరు గెలిచినా తక్కువ ఓట్లుతో గెలుస్తారనే ప్రచారం ఉంది. ప్రియదర్శిని కాలేజీ వద్ద పోలీసుల బందోభస్తు కట్టుదిట్టం చేశారు. ఎక్కడా పెట్రోల్, డీజిల్ వ్యక్తిగతంగా అమ్మకుండా చర్యలు తీసుకుంటున్నారు..

- ◆ఏజెంట్ల వివరాలు సేకరణ
- ◆నేరచరిత్రపైనా సమాచార పరిశీలన
- ◆పెట్రోల్, డీజిల్ వ్యక్తిగత అమ్మకాలు నిషేధం
- ◆కంటికి రెప్పలా ఈవిఎంల రక్షణ



కౌంటింగ్ కేంద్రాల వద్ద పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ విషయంలో ఉత్కంఠ నెలకొంది. జిల్లా ఎన్నికల చరిత్రలో సుమారు 80 శాతం పోలింగ్ జరిగింది. ఉదయగిరి, సర్వేపల్లి, కందుకూరు, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల్లో సుమారు 83 శాతంకు మించి పోలింగ్ జరిగింది. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా చూశారు. పోలీసులు నిఘా పెద్దగా కనిపిం చపో యినా ప్రజలే ప్రశాంతంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోలింగ్ తరువాత ఎన్‌డిఎ కూటమికి అవకాశాలున్నయని సర్వేలు చెబుతున్నాయి. టిడిపి నేతలు సైతం ఎక్కువ స్థానాలు తామే గెలుస్తామని చెబుతున్నారు. ఈ విషయంలో వైసిపి అభిమానులు కొంత నిరుత్సాహంగా కనిపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లండన్ వెళ్లే ముందు 151 మించి సీట్లు వస్తాయని ప్రకటించారు. అప్పటి నుంచి వైసిపి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. తాము మళ్లీ అధికారం లోకి వస్తామని చెబుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎవరు గెలిచినా వైసిపి, టిడిపి నేతలు తక్కువ మెజార్టీతోనే గెలుస్తారని ప్రచారం సాగుతోంది. ప్రధానమైన నియోజకవర్గాల్లో భారీ పోలింగ్ జరిగింది. ఈ నియోజకవర్గాల నుంచి బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాద్, విదేశాల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చారు. ఇందులో ఆయా పార్టీల అభ్యర్థులు కూలీ పనులకు వెళ్లినవారిని బస్సులు, వాహనాల్లో తరలించారు. మాచర్లలో జరిగిన అక్రమాల నేపథ్యంలో కౌంటింగ్ రోజులు గొడవలు జరుగుతాయని ఎన్నికల సంఘం నుంచి అధికారులకు సమాచారం వచ్చింది.

కౌంటింగ్‌పై ప్రత్యేక నిఘా..

వచ్చే నెల 4న జరిగే కౌంటింగ్‌కు సంబందించి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తక్కువ ఓట్లతో అభ్యర్థులు విజయం సాధించే సమయంలో వివాదాలు జరగడం, దౌర్జన్యాలు గతంలోనూ జరిగాయి. గత ఎన్నికల్లో నెల్లూరు నగర ఓట్ల లెక్కింపులో నారాయణ, అనిల్ మధ్య హోరా హోరీ పోటీ జరిగింది. తక్కువ ఓట్లతో అనిల్ గెలినట్లు ప్రకటించారు. కౌంటింగ్ జరిగిన డికె మహిళా కళాశాల వద్ద వివాదం జరిగింది. రేపు జరిగే కౌంటింగ్ సమయంలో తక్కువ ఓట్లతో విజయం సాధించే క్రమంలో వివాదాల జరిగే అవకాశాలున్నట్లు గుర్తిం చారు. కౌంటింగ్ ఏజెంట్లుగా వచ్చే వ్యక్తుల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నేర చరిత్ర ఉందా. ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుం టున్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల ఈవిఎంలను ప్రియదర్శిని కాలేజీ వద్ద చేర్చారు. గతం కంటే భారీగా పోలీసు బందోభస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. పాస్ ఉన్నవారిని తప్ప ఎవరినీ ఆ చుట్టుపక్కలా రానివ్వకుండా చూస్తు న్నారు. ఈవిఎంలకు ఏమైనా ప్రమాదం చేస్తా రోమనని నిఘా పెట్టారు. పెట్రోల్‌ను వాహనాలకు తప్ప విడిగా అమ్మడాన్ని నిషేధి ంచారు. ఎస్‌పి ఆరీఫ్ ప్రత్యేక నిఘా పెట్టారు. ఉదయగిరి ప్రాంత ంలో బాటిల్స్‌లో పెట్రోల్ అమ్మిన వ్యక్తిని, కొనుగోలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. జిల్లా వ్యాపితంగా దీనిని అమలు చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్‌తో చర్యలకు పాల్పడుతారని ఆనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రియదర్శిని వద్ద నిఘా

ఈవిఎం బాక్సలు భద్రపరిచి ఉన్న కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీని కంటికి రెప్పలా చూస్తున్నారు. అన్ని నియోజకవర్గాల బాక్స్‌లను గదిలో ఉంచి సీల్ చేశారు. అక్కడే ఇరు రాజకీయపార్టీలకు చెందిన వ్యక్తులు కాపలా ఉన్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి ఇరుపార్టీలకు చెందిన వ్యక్తులు మూడు షిఫ్టులుగా కాపలా కాస్తున్నారు. ఈవిఎంలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూస్తున్నారు. స్థానిక పోలీసులతోపాటు కేంద్ర బలగాలు ప్రతిక్షణం పరిశీలిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా కాలేజీ పరిసరాలు మొత్తం జల్లెడపడు తున్నారు. జూన్ 4న కౌంటింగ్ జరిగే రోజు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి రోజూ ఎన్నికల అధికారి హరినారాయణన్, ఎస్‌పి ఆరీఫ్ పరిశీలిస్తున్నారు. మాచర్ల ఉదంతంతో ఏం జరుగుతుందోననే భయం అందరిలో కనిపిస్తోంది. మరో 10 రోజులు ఈ ఉత్కంఠ కొనసాగనుంది.

నేటి నుంచి టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



మాట్లాడుతున్న ఆర్ఐఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నేటి నుంచి జూన్ 1 తేదీ వరకు జిల్లాలోని 51 కేంద్రాలలో నిఘా నీడలో జరుగుతాయని ఆర్ఐఓ ఏ. శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షలు 51 కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతా యన్నారు. రెండో సంవత్సరం పరీక్షలు 29 కేంద్రాలలో మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరుగుతా యన్నారు. 20,317 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతుండగా వీరిలో 12, 687 మంది ఇంప్రూవ్ మెంట్ రాస్తుండగా మిగిలిన వారు ఫెయిలయిన సబ్జెక్టులకు హాజరవుతున్నారన్నారు. 19,826 మంది జనరల్ విద్యార్థుల కాగా, 491 మంది వొకేషనల్ విద్యార్థులు ఉన్నారన్నారు. రెండవ సంవత్సరంలో 5,074 మంది జనరల్ విద్యార్థులు కాగా, 538 మంది వొకేషనల్ విద్యార్థులు. ఉన్నారన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాను 27 జోన్లగా విభజించి 51 పరీక్షా కేంద్రాలను గుర్తించామన్నారు. పట్టణంలోనే 22 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆదేశాలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశంలో పరీక్షలు సక్రమ నిర్వహణ కోసం అన్ని శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను చర్చించినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు, ఇతర పరీక్ష సామాగ్రిని ఇప్పటికే తరలించినట్లు తెలిపారు. గతంలో ఉన్న డిపార్టుమెంటల్ ఆఫీసర్ స్థానాన్ని రద్దుచేసి అన్ని ప్రభుత్వ ,ప్రయివేటు కళాశాలల పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్ల తో పాటు అడిషనల్ ఛీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో కొనసాగుతున్న డిఆర్‌డిసి వ్యవస్థను రద్దుచేసి రాష్ట్రం మొత్తం మీద ఎంపిక చేసిన ఆర్.ఆర్.ఎస్.సి ల ద్వారా జవాబు పత్రాలు సేకరణ, స్కానింగ్ ప్రక్రియలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సమావేశంలో బిడి దీన దయాల్, వేణుగోపాల్, కొండయ్య పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా కౌంటింగ్ ప్రక్రియ



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చివరి ప్రక్రియ కౌంటింగ్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, జిల్లా కౌంటింగ్ కమిటీ సభ్యులకు సూచిం చారు. స్థానిక కనుపర్తి పాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో కలిసి రిటర్నింగ్ అధికారి, కమిటీ అధ్యక్షుడు నేతత్వంలోని కమిటీ సభ్యులంతా గురువారం పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలన్నారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచిం చారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దష్టి సారించాల న్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్.డి.ఓ, మలోలా, అడిషనల్ ఎస్‌పి నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. సంపత్ కుమార్, ఈఈ చంద్రయ్య, నెల్లూరు రూరల్ తహశీల్దార్ పాల్గొన్నారు.

'టిఆర్ఆర్' ప్రిన్సిపల్‌గా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు ఉద్యోగ బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఇంట ర్మీడియట్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు గుంటూరు ఆర్‌జెడి ఆదేశాలకు అనుగుణంగా ఇటీవల ఇన్‌ఛార్జిగా ఉన్న స్థానాన్ని ఎఫ్ఎసి ప్రిన్సిపాల్‌గా ఓరుగంటి వెంకటేశ్వ రావును నియమించారు. వెంకటేశ్వరరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి విద్యార్థులు ఉన్నత ప్రమా ణాలకు కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పట్టణంలో కళాశాలకు మంచి పేరును తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. అధ్యాపకులు తొట్టెంపూడి సుబ్బారావు, మస్తాన్వలి, పరుచూరి ఉష, మాధవి, లక్ష్మి, చుండూరి బాబురావు, కలగట్ల హజరత్ అయ్యా, కట్ట సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ అక్రమ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్‌కి అభినందనలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వర్లు



ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖా గ్రంథాలయంలో ఎపి పౌర గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా ధమ్మచక్ర ఫౌండేషన్ నిర్వాహణలో గౌతమబుద్ధ జయంతి సభను నిర్వహించారు. ఈ సభకు ప్రధాన సందేశకులుగా హాజరైన "జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. "నేటి సామాజిక సంక్షోభ సమాజంలో బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. ఈ బుద్ధ జయంతి కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ బుద్ధునికి నివాళి అర్పించారు. గ్రంథ పాలకురాలు పి నాగరజని మాట్లాడుతూ "విద్యార్థి -యువజనులకు సామాజిక పరిజ్ఞానాన్ని అందించగలిగేది గ్రంథాలయేనని, అందుకు విద్యార్థి యువజనులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రంథాలయ కమిటీ సభ్యులు ఏ వి ఆర్ మూర్తి,పగడాల రోశయ్య, షేక్ ఖాదర్ బాషా, చిల్లర సుబ్బారావు, సలోవర్, ఎం లక్ష్మినారాయణ ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్‌పి కె. ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు నిర్వహించే వరకు ప్రతి రోజు నిర్వహించే తనిఖీల్లో భాగంగా గురువారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను వారిరువురు పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి

చిన్నచెరుకూరులో విషాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విద్యుత్ షాక్ తగిలి దంపతులు మృతిచెందిన విషాద ఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ ఘటన గురించి మృతుల కుమారుడు రాకేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. తోటపల్లిగూడూరు మండలం చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన అన్నం నరసయ్య (60), అన్నం భాగ్యమ్మ (55) దంపతులు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘతానికి గురై మృతిచెందారు. కల్లుగీత కార్మికుడైన నరసయ్య బుధవారం రాత్రి భోజనం చేసి గదిలోకి వెళ్లి టేబుల్ ఫ్యాన్ వేసుకొని పడుకొని నిద్రపోయాడు. ఈ క్రమంలో ఫ్యాన్‌కు విద్యుత్ ప్రసరణ కావడంతో నరసయ్య నిద్రలోనే మత్యువాతపడినట్లు తెలిసింది. భర్త ఉదయం వరకు గదిలో నుంచి బయటకు రాకపోవడంతో లేపేందుకు వెళ్లిన భార్య భాగ్యమ్మ కూడా విద్యుత్ ఘతానికి గురై మృతిచెందింది. విద్యుత్ షాక్ తగిలి తల్లిదండ్రులు మృతి చెందినట్లు గ్రహించిన కుమారుడు రాకేష్ మెయిన్ స్విచ్ ఆపినట్లు తెలిసింది. కుమారుడు రాకేష్ ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మతులు నరసయ్య, భాగ్యమ్మలు కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తూ కస్టపడి తమ ఇద్దరు బిడ్డలను ఇంజినీరింగ్ చదివిస్తున్నట్లు తెలిసింది. అన్యోన్యంగా సాగుతున్న ఈ కుటుంబంలో నెలకొన్న ఈ దుర్ఘటన గ్రామస్తులను కలచి వేసింది.



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన దంపతుల మృతదేహాలు

భూసార పరిరక్షణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు మండలం విక్కిరాలపేట , కొండి కందుకూరు గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో భూసార పరిరక్షణకై రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయాధికారి వి .రాము ఆధ్వర్యంలో గురువారం జరిగినది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి.అనసూయ మాట్లాడుతూ రైతులందరూ భూసార పరిరక్షణకు, నాణ్యమైన దిగుబడులు పొందటానికి రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సమగ్ర పోషక యాజమాన్యం కొరకు సేంద్రీయ, జీవన ఎరువులు , పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు వాడాలని, ఇవి వాడటం వలన భూమి సారవంతం అయ్యి, భౌతిక రసాయన స్వరూపం మారి,గుళ్ళ బారి, నీటిని పీల్చుకునే గుణం పెరిగి , భూమిలో కర్బన శాతం పెరిగి,సమతుల్యమైన పోష కాలు మొక్కకు అంది మంచి దిగుబడులు పొం దటానికి అవకాశం ఉందని తెలియజేసారు మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ కొత్తరకం ఎరువులైన నానో యూరియా మరియు నానో యూరియా , నానో డి ఎ పి ఎరువులు పై పాటుగా పిచికారీ కొరకు అందుబాటులో వున్నాయని ఇవి వాడటం వలన భూమి కాలుష్యాన్ని , రైతు ఖర్చు తగ్గించి మంచి దిగుబడులు పొంద వచ్చునని తెలిపారు, అలాగే 50 శాతం రాయితితో పచ్చిరొట్ట విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులకు అందజేయుటకు సిద్ధంగా ఉన్నాయి అని, కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పై కార్యక్రమంలో విక్కిరాలపేట మరియు కొండి కందుకూరు,గ్రామ వ్యవసాయ సహాయకులు డి.రోషిణీ , కె.చంద్రిక ఉన్నారు.



గుడ్లూరులో పందేల జోరు

ప్రజాశక్తి - గుడ్లూరు

ఓట్ల లెక్కింపు దగ్గర పడే కొంది వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య జోరుగా పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నడూ లేని విధంగా మండలంలో పందాల జోరు చర్చనీయాంశంగా మారింది. బసిరెడ్డి పాలెం .చెంచిరెడ్డిపాలెం, రాళ్లపాడు తదితర గ్రామాలకు చెందిన ఇరు వర్గాలకు కార్యకర్తలు రాష్ట్రంలో చంద్రబాబు కచ్చితంగా సిఎం పదవి ప్రమాణం చేస్తారని, టిడిపి వారు మళ్లీ జగనే సిఎం అవుతారని వైసిపి వర్గీయులు పోటా పోటీగా పందేలు వేసుకుంటున్నారు. టిడిపి అభిమానులు కొంతమంది లక్షకు లక్షన్నర చెల్లిస్తామని వైసిపి వారికి బహిరంగంగానే చెబుతున్నారు. కొంతమంది చంద్రబాబు సిఎం అవుతారని, జోరు పెంచడంతో వైసిపి వారు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కందుకూరు ఎంఎల్ఎగా టిడిపి అభ్యర్థి గెలుస్తారని కొంతమంది దూకుడు పెంచడంతో వైసిపి వర్గీయులు వెనక్కి తగుతున్నారు. ఓటింగ్ సరళిలో పెరిగిన ఓటింగ్ శాతం టిడిపికే పడి ఉంటాయని ఎక్కువమంది దీమా వ్యక్తం చేస్తున్నారు. దీంతో వైసిపి కార్యకర్తలు కందుకూరు నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఎవరికీ ఎంత ఓటింగ్ శాతం జరిగి ఉంటుందో అంచనాలు వేసుకుంటున్నారు. వైసిపి అభిమానులు కొందరు నియోజకవర్గంలోని ప లు గ్రామాలు పర్యటించి ఓటింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. దీంతో అయా వర్గాల మధ్య ఉత్కంఠ నెలకొంది.

ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి -నెల్లూరు :ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని వచ్చిన ఆరోపణలు రావడంతో రుజువు కావడం తో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కొవాకొల్లు మధు పై ఎన్నికల సంఘం సస్పెన్షన్ వేటు వేసింది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి పలు ఫోటోలను, సాక్షాల ను ఎన్నికల అధికారులకు టి డి పి నాయకులు సమర్పించారు. అదే విధంగా జిల్లా ఎన్నికల అధి కారి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సాక్షాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న మధుసూదన్‌పై సస్పె న్షన్ వేటు వేస్తూ ఎన్నికల అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.



గ్రంథాలయంలో విద్యార్థుల చేత చదివిస్తున్న దృశ్యం

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- ఉలవపాడు : ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా పాఠశాల విద్యార్థులతో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివించటం జరిగిందని గ్రంథ పాలకులు డి కోటేశ్వరావు తెలిపారు. అనంతరం పిల్లలకు స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వచ్చే ఆదివారం స్వర్గీయ దేవరపల్లి వెంకట కష్టారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరిత రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారన్నారు. ఆ రోజు జరిగిన కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-నెల్లూరు : రామూర్తి నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని ఉస్మాన్‌సాహెబ్ పేట ప్రాంతంలోని శివాలయం రథోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని నేటి ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ పరిధిలో రేబాల హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట, రేబాల వీధి, ప్రకాష్ నగర్, ఎన్‌డిఆర్ లేఔట్, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలోని విద్యుత్తు వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



మువ్వా కొండయ్యను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

మువ్వా కొండయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : డాక్టర్ మువ్వా కొండయ్య ను సిపిఎం నాయకులు గురువారం పరామర్శించారు. కందుకూరు పట్టణంలో హోమియో వైద్యులుగా ఉండి సిపిఎంను అభివృద్ధి చేయటంలో కీలకపాత్ర కొండయ్య వహించారు. పార్టీ రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా చేసే నిర్ణయాల్లో మంచి చెడులను నిరంతరం కొత్త కార్యకర్తలకి చెబుతూ పార్టీ నిర్ణయాన్ని అమలు చేయాలని చెప్పి సమావేశాల్లో గట్టిగా చెప్పేవారు. ఆచరణకు సంబంధించి ఏ కార్యక్రమం జరిగిన తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరై సిపిఎం వైఖరినే వివరించారు. అలాంటి కొండయ్య అనేకమంది కార్యకర్తలకి సహాయ, సహకారాలు అందిం చడంలోనూ, తన భార్యను సీతారావమ్మని పార్టీ సభ్యులుగా తయారు చేయడంలో కీలక పాత్రపోషించారు. పట్టణంలో పార్టీఆఫీసును నిర్మాణం చేయడంలో కొండయ్య పాత్ర కీలకమైంది. ఈ నేపథ్యంలో వయోభారంతో బాధపడుతున్న ఆయన్ను నాయకులు పరామర్శించారు.పరామర్శించినవారిలో సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు, జివిబి కుమార్, జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

'పిరికివాడు మాజీ మంత్రి సోమిరెడ్డి'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తమ నాయకులు, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి రేవ్ పార్టీ గురించి సవాల్ విసిరితే ఎదుర్కొనే ధైర్యం లేక పారిపోయిన పిరికివాడు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అని వైసీపీ జిల్లా అధ్యక్షులు తలమంచి సురేంద్ర బాబు ఎద్దేవా చేశారు. రేవ్ పార్టీలో మంత్రి కాకాణి స్టిక్కర్ ఉన్న వాహనంపై టీడీపీ నాయకులు చేసిన విమర్శలను వైసీపీ నాయకులు తిప్పి కొట్టారు. గురువారం మండలంలోని కోవెరపాలెం గ్రామంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర బాబు మాట్లాడుతూ టిడిపికి చెందిన గ్రామస్థాయి నాయకులు మంత్రి గోవర్ధన్ రెడ్డిపై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని ఖాబ్దాదర్ అని హెచ్చరించారు. బెంగళూరు సంఘటనపై మంత్రి కాకాణి, మాజీ మంత్రి సోమిరెడ్డిలు పరస్పరం విమర్శించుకున్నారని తెలిపారు. ఈ విషయంపై ఏ మాత్రమూ అవగాహన లేని దీనిపై అవగాహన లేని గ్రామస్థాయి టిడిపి నాయకులు అనవసరంగా తిరిగి సోమిరెడ్డినే తిట్టించారని ఎద్దేవా చేశారు. జూన్ 4న ఏదో జరుగుతుందని ప్రగల్బాలు పలుకుతున్న టిడిపి నాయకులు భారీ ఎత్తున డైపర్లు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. రేవ్ పార్టీ విషయంలో మంత్రి కాకాణి రక్త నమూనాలకు సిద్ధమైనప్పటికీ సోమిరెడ్డి మొహం చాటేయడం ఆయన పిరికితనానికి నిదర్శనం విమర్శించారు. మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి నీచ చరిత్ర జగమెరిగిన సత్యం అని అన్నారు. మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ తమ నాయకులు గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతేకాదు తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని నాయకులకు హితవు చెప్పారు. ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జడ్పిటిసి చిరంజీవి గౌడ్, వైసీపీ నాయకులు తిరువల్లూరు ఈశ్వరయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-మనుబోలు

మండలంలోని అక్క పేట వీరంపల్లి గ్రామంలోని రైతులకు వ్యవసాయ అధికారి జహీర్ భాష ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు భూసారం పెంపొందించడం పై అవగాహన కల్పించారు ప్రతి రైతు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరు వులు వాడాలని పశువుల పేడ జీవన ఎరువులు ప్రకతి వ్యవసాయ పద్ధతులను పాటించి భూసారాన్ని పెంపొంది ంచాలని సూచించారు. అదేవిధంగా జనుము జీలగా పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట వైర్లను పూత దశలో భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలో తిరిగి సూక్ష్మ పోషకాలు నెలలో తేమశాతం పెరిగి భూసారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అక్కంపేట వి ఏ ప్రతాప్, వీరంపల్లి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారి

'మేకపాటి విజయం తథ్యం'

ప్రజాశక్తి-ఉదయగిరి

భారీ మెజారిటీతో ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యమని ఉదయగిరి వైసీపీ నాయకులు ఆశాభావం వ్యక్త చేశారు. గురువారం మేకపాటి స్వగృహంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఉదయగిరి ప్రాంతానికి మకుటం లేని మహారాజులు మేకపాటి సోదరులెనన్నారు. యువ నాయకుడు మేకపాటి అభినవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు రాత్రి పగలనక ఆయన గెలుపునకు ముమ్మర ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండవసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తపరిచారు. ప్రతిపక్షాలు ఎన్ని అవాంతరాలు సృష్టించిన మేకపాటి విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో గడియాల్చి ఎస్దాని, ముత్తుజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రత్యేక అవసరాల విద్యార్థుల గుర్తింపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల సర్వే గుర్తింపు చేసినట్లు ఐఆర్పిలు శివ నందిని సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను భవితా కేంద్రాలలో ప్రవేశం కల్పించడానికి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించామన్నారు. అందులో భాగంగా ఏపీసి ఉషారాణి హరి ఆదేశాల మేరకు మండల స్థాయిలో గ్రామాలలోని సచివాలయాలలోని ఐఆర్పీలు సర్వే చేసి 21 రకాల వైకల్యాలు గల విద్యార్థులను గుర్తించామన్నారు. వారి వివరాలన్నిటిని మండల విద్యాశాఖ అధికారి ధ్రువీకరణతో సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపించాలని తెలిపారు. భవిత సెంటర్ కు వచ్చే విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ గర్ల్స్ కి స్టైఫండ్ నడవలేని వికలాంగులకు ఎస్కార్ట్ అలవెన్స్ అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచానికే పరిమితమైన వికలాంగులకు ప్రతి శనివారము ఇంటి వద్దనే విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వీరికి హోమ్ బేస్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా రాయితీలు కల్పించడం జరుగుతుందని ఐఆర్పిలు వివరించారు.

27 నుంచి పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించి 2024-25 విద్యాసంవత్సరా నికి గాను షెడ్యూలను విడుదల చేశారని కావలి (రుద్ర కోట)గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. సుశీల్ కుమార్ ప్రియ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు వివరాలను అందిస్తూ మే 24వ తేదీ శుక్రవారం నుంచి జూన్ 2 వ తేదీ ఆదివారం వరకు పది రోజుల పాటు విద్యార్థులు అన్ లైన్ ప్రాసెసింగ్ కోసం ఫీజు చెల్లించవలసిఉంటుందన్నారు. ధ్రువ పత్రాల పరిశీలనను మే 27 సోమవారం నుంచి జూన్ 3 సోమవారం వరకు 8 రోజులు పాటు చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఆప్షన్ల నమోదు కోసం మే 31వ తేదీన నుంచి జూన్ 5 తేదీ వరకు సమయం కేటాయించామన్నారు. ఆప్షన్లలో మార్పునకు జూన్ 5వ తేదీ నిర్ధేశించామన్నారు. సీటు ఎలాట్ మెంట్‌కు జూన్ 7 తేదీ నిర్ధేశించగా, జూన్ 10నుంచి 14వ తేదీ వరకు ఆన్ లైన్ విధానంలో విద్యార్థులు సెల్ఫ్ జాయినింగ్ అయి, కళాశాలలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు.జూన్ 10 తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ క్లాసులు ప్రారంభమవుతాయని తెలియజేశారు.

వ్యాక్సినేషన్ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్‌ను వ్యాధి లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ అందించాలని గండిపాలెం పీహెచ్ సి వైద్యాధికారిణి శివ కల్పన పేర్కొన్నారు. గురువారం స్థానిక డాక్టర్ ఎం.శివ కల్పన ఆధ్వర్యంలో అడల్ట్ బి సి జి టీకాల కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం క్షయ వ్యాధి వచ్చి తగ్గిన రోగులకు, పొగ తాగే వారికి, 18 శాతం కన్నా తక్కువగా ఉన్నవారికి, క్షయ వ్యాధిగ్రస్తుల దగ్గర సంబంధం ఉన్నవారికి, ఈ వ్యాధి బారిన పడి 18 సంవత్సరాలు పైబడిన వారికి ఈ టీకాలు ఉచితంగా అందజేయబడునని తెలిపారు. మండలంలోని 12 సచివాలయల పరిధిలో ప్రతి గురువారం అడల్ట్ బిసిజి టీకాల కార్యక్రమాన్ని నిర్వహి స్తామని తెలిపారు. మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఈ వ్యాధి బారిన పడ్డ ప్రతి ఒక్కరూ బీసీజీ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


తమ నాయకులు, మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహ న్ రెడ్డి చేసిన వి మర్శలకు సమాధానం చెప్పలేక వ్య క్తిగ త విమర్శలకు దిగడంతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్థాయి దిగజా రిందని టీడీపీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి కావల్ రె డ్డి శ్యాం సుందర్ రెడ్డి విమర్శించారు. బెంగళూరు రేవ్ పార్టీలో కాకాణి స్టిక్కర్ తో కనిపించిన వాహనం గురించి మాజీ మంత్రి చంద్ర మోహన్ రె డ్డిపై గోవర్ధన్ రెడ్డి చేసిన విమర్శలను గురు వారం ఏర్పాటు చేసిన మీ డియా సమావేశం ఆయన ఖండిం చారు. ఈ సందర్భంగా శ్యాం సుంద ర్ రెడ్డి మా ట్లాడుతూ బెంగళూరులో చోటు చేసుకున్న రేవ్ పార్టీలో మంత్రి కాకాణి స్టిక్కర్‌తో వాహనం పట్టుబడడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో తమ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తగత విమర్శలు చేయడం మంత్రి కాకాణి నీఛరాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. మంత్రి హోదాలో ఉండి నీతికి నిజాయతీకి ప్రాధాన్యత ఇచ్చే సోమిరెడ్డిని అవినీతి అక్రమాలకు పాల్పడే గోవర్ధన్ రెడ్డి చేసిన విమ ర్శలను తీవ్రంగా ఖండించారు. సోమిరెడ్డి చేసిన విమర్శలకు జవాబు చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం గోవర్ధన్ రెడ్డి కుసంస్కారాన్ని ఎత్తి చూ పు తోం ద ని దుయ్యబట్టారు. ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో తాను పాల్పడిన అవినీతి, అక్రమాలు, అరాచకాల పై మంత్రి గోవర్ధన్ రెడ్డి సిబిఐ విచారణ కోరితే బాగుం టుం దన్నా రు. కోర్టు ఫైల్ చోరీ కేసు నేటికీ విచారణలో ఉందని, సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చినట్టు మంత్రి కాకాణి డప్పుకొట్టుకుం టుండడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల్లో తమరు పంచిన కల్తీ మద్యం తాగి ఏడుగురు చనిపోయిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దానిపై నువ్వు సిబిఐ నుంచి క్లీన్ చిట్ తెచ్చుకోగలవా ? అని మంత్రి కాకాణికి సవాల్ విసిరారు. ఉడతాపురం మైన్ కుంభకోణంలో ప్రమేయం లేదని క్లీన్ చిట్ లేదని తెచ్చు కోగలవా అని నిలదీశారు. ఆరోపణ వచ్చినప్పుడు హుందా గా స్వీకరించి సరైన సమాధానం ఇవ్వాలి గాని, వ్యక్తిగత దూషణలకు, విమర్శలకు దిగిన మంత్రి గోవర్ధన్ రెడ్డి వైఖరి పట్ల సభ్యసమాజం సిగ్గుతో తలదించుకొం టోందని పేర్కొన్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలని వ్యక్తిగత విమర్శ లు చేయడం ద్వారా స్థాయి, హోదా దిగజార్చు కోకూడదని మంత్రి గోవర్ధన్ రెడ్డికి హితవు చెప్పారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగపట్నం సుధీర్ బాబు, మాజీ ఎంపీపీ మహిళా నేత ఇంగి లాల నిర్మలమ్మ, మత్స్యకార మండల అధ్యక్షులు దండు వాసు, దళిత నాయకులు చింతా సీతారామయ్య త దితరులు సోమిరెడ్డిపై కాకాణి చేసిన వ్యక్తిగత విమర్శల ను తిప్పి కొట్టారు. ఈ ఎన్నికల్లో సోమిరెడ్డి విజయం తథ్యమన్నారు. సమావేశంలో కంజి సాయిరాం, పామంజి దొరబాబు, భక్తాన్ని రామాంజనేయులు, పామం జి గోపి, గుడ్లూరు గోపాల్ నాయుడు, చుక్కపల్లి మల్లి కార్జున్ నాయుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు, ముంగలదొరువు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రంలో గురువారం సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సం దర్భంగా ఎంఏఓ వి.వి శిరీష రాణి మాట్లాడుతూ వాతా వరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు వరిలో దిగు బడులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఈ నేపధ్యంలో తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను విని యోగించాలని సూచించారు. రసాయన ఎరు వులను మాత్రమే వాడకుండా సేంద్రియ పదారా ధ్ధలను ఉ పయోగించాలని సూచించారు. దాంతో ఆరోగ్య వంతమైన భూమి రైతు సొంతం అవుతుందన్నారు. వరి పంటలో అధిక, సుస్థిర దిగుబడులు సాధించాలంటే పోషక పదార్థాలు సమతుల్యంగా తగిన మోతాదులో అందాలంటే సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. సమతుల్యంగా పోషక పదార్థాలు వాడకపోతే తెగుళ్ల వల్ల పంట ఎదుగుదల తగ్గి దిగుబడి తగ్గిపోతుందని, పంట అవసరాన్ని బట్టి, భూసార సహజ వనరుల శక్తిని సమన్వయం చేసి నత్రజని, భాస్వ రం, పొటాష్ ఎరువుల వాడకం నిష్పత్తిని నిర్ణయించాలన్నారు. కేవలం నత్రజని ఎరువులనే అధికంగా వాడి భాస్వరం పొటాష్ ఎరువులను వాడకపోవడం వలన చీ డపీడల ఉధతి ఎక్కువై పంట నాణ్యత తగ్గుతుందని సూచించారు. భూసార పరిరక్షణకు, సుస్థిర ది గుబడులకు, ఉత్పత్తి స్తబ్దతను అధిగమించడానికి రసా యన ఎరువులతో పాటు అందుబాటులోని సేంద్రియ ఎరువులు గానీ, జీవన ఎరువులుగానీ 30-50 శా తం మేర వాడుకోవాలన్నారు. అంతేగాక పచ్చిరొట్ట ఎరువు లు కూడా వాడి పైరుకు సమతు ల్యంగా పోషక పదార్థా లు అందించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వా రా రైతులకు సమగ్ర పోషక యాజమాన్యం, సేంద్రియ, ప చ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల వాడకం, ఉపయో గాలు, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, సేంద్రి య వ్యవసాయం గురించి మండల ంలోని అన్ని రైతు భ రోసా కేంద్రాలలో రైతులకు శిక్షణ, అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సుల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ. కుసు మ, సీహెచ్. కావేరి, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఏఓ వి.వి శిరీష రాణి

విడవలూరులో పారిశుధ్యం అధ్వానం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-విడవలూరు


పట్టణంలో పారిశుధ్యం పరకేసింది. ఎటు చూసినా చెత్తకుప్పలతో నిండిపోయింది. పంచాయతీ పరిధిలో ఎవరు పట్టించుకోక పోవడంతో బస్టాండ్ సెంటర్లోని దుకాణ దారులు చెత్తను రోడ్డుపై వేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడం వలన దుర్వాసన వెదజల్లు తుందని స్థానికులు అంటున్నారు. ఈ చెత్త వలన దోమలు, పందుల బెడదా ఎక్కువ అవుతుందని మండల ప్రజలు వాపో తున్నారు. ఇప్పటికైనా అధికారులు మర్రిపాడు సెంటర్‌లో చెత్తను తొలగించి పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


చెత్త వేసిన దృశ్యం

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

బుధవారం రాత్రి సర్వాయ పాలెం పంచాయతీలోని "మాతిన వారిపాలెం" గ్రామం లో సుమారు ఇరవై మందికి పైగా ప్రజలు కలుషిత నీరు తాగి వాంతులు, విరోచనాలు రావడం తో ప్రముఖ డాక్టర్ ఉమా చంద్ ....హాస్పిటల్ లో ఉన్న బాధితులకు ట్రీట్ మెంట్ చేస్తుండగా,కావలి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వారిని టీడీపీ నాయకులు వెళ్లి పరామర్శించారు. సర్వాయపాలెం టీడీపీ నాయకులు ఉప్పాల వెంకయ్య,బ్రహ్మయ్య, పట్టణ టీడీపీ నాయకులు తిరివీధి ప్రసాద్,ఉప్పల శ్రీనివాసులు వెళ్ళి పరామర్శించారు. అక్కడ నుంచి నాయుకులు కావ్య కృష్ణారెడ్డితో ఫోన్లో మాట్లాడి విషయం చెప్పడం జరిగింది.ఆయన డాక్టర్‌తో మాట్లాడి విషయం తెలుసుకొని బాధితలకు మనో ధైర్యం చెప్పారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఏడురోజులు రైల్వే గేటు మూత

ప్రజాశక్తి-వెంకటాచలం

మండల కేంద్రంలోని వెంకటాచలం రైల్వే గేటు మరమ్మతుల కారణంగా ఏడు రోజులు పాటు మూతపడనుంది. రైల్వే గేట్ మార్గం రాకపోకలు సాగించే రోడ్డును, రైల్వే పట్టాలను బాగు చేసే ప్రక్రియలు స్థానిక రైల్వే శాఖ అధికారులు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ పనులు నేటి నుంచి 29వ తేదీ వరకు జరగను న్నాయి. ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు వేరే మార్గాలలో వెళ్లాలని సూచించారు. ఈ విషయాన్ని వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు..

ఘనంగా డివైన్ చర్చి వార్షికోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని తోటపల్లి గ్రామంలో గల డివైన్ వర్షిప్ చర్చ్ వార్షికోత్సం బుధవారం రాత్రి అత్యంత ఘనంగా జరి గింది. ఫెలోషిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్ కుందవారం బాబి ఇమ్మా నుయేల్ అధ్యక్షతన, స్థానిక చర్చ్ పాస్టర్ రాజేష్ రూఫస్ పర్యవేక్షణలో జరిగింది. ఈ వార్షికోత్సవ కూడికకు పాస్టర్ పథ్విరాజ్ (గెత్స్ మనే ఇ వాంజిలికల్ మినిస్ట్రీస్, గుంటూరు) ముఖ్య ప్రసంగీకులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పాస్టర్ ప్రసంగించారు.వార్షికోత్సవ వేడుకలకు హాజరైన వారికి స్థానిక సంఘం, పాస్టర్ రా జేష్ రూఫస్ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

కాశీనాయన ఆశ్రమంలో రుద్రాభిషేకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని కాశీనాయన ఆశ్రమంలో వెలిసి ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో లోక క్షేమం కోరుతూ వర్షాలు కురియాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఏకాదశ రుద్రాభిషేకాలు మూడవరోజు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా నుంచి పలువురు పురోహితులు సహస్ర ఘ టాభిషేకాన్ని సాంప్రదా యంగా నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి అభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు..

కోడి పందేల స్థావరంపై దాడులు...

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు గ్రామ శివారులో కోడిపందేల స్థావరంపై గురువారం ఎస్ ఐ కె.తిరుపతయ్య తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పందెం రాయుళ్లను, 20 బైకులు, 9 కోళ్లను, రూ.5700/- నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైతులకు ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు

మండలలోని ఊటుకూరు రైతు భరోసా కేంద్రాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులు, నానో యూరియా, నానో డీఏపీలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఓ మోతాదులో ఎరువులు వాడటం వల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చ న్నారు. వావిళ్ల గ్రామ రైతులకు పచ్చి రొట్టి విత్తనాలు అందజేశా మన్నారు. కార్యక్రమంలో విఏఏలు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ఒంగోలు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన 'వామ్ 'కావలి మహిళా విభాగ్ చలివేంద్రం ప్రారంభించారు. కావలి వాస్తవ్య లు పేరూరి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం గాధంశెట్టి స్వాములు కుటుంబ సభ్యులు పాదర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో చల్లని మంచినీరు, మజ్జిగ,వెజిటబుల్ పలావ్ బాటసా రులకు, వాహన దారులకు అందించారు.వారికీ వారి కుటుంబ సభ్యులకుశుభా కాంక్షలు తెలియజేశారు.



వైభవంగా నృసింహస్వామి కళ్యాణం


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పెంచల లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని తిరునాళ్ల తిప్ప వద్ద వెలసియున్న పెంచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరగ నున్న జయంతి ఉత్సవాల్లో భాగంగా గురు వారం స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో జరిగే రీతిలోనే ఈయాలయంలో అక్కడ జరిగిన రోజే కళ్యాణ మహోత్సవం జరిపించడం ఆనవాయితీ. అదేవిధంగా స్వామి వారి మూల విరాట్ కు విశేష ద్రవ్యాలతో అభిషేకలు నిర్వహించి వారిని సుందరంగా అలంకరించారు. అనంతరం లక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహ స్వామి , చెంచులక్ష్మి దేవి దేవతల ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదికపై ఉంచి అలంకరించారు. అనంతరం శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణం అనంతరం వారి స్థాయిలో అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

రైతులు భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు సిహెచ్‌ఎస్ లక్ష్మి పేర్కొన్నారు మండలంలోని తలమంచి .వెంకన్నపురం గ్రామాల్లో గురువారం రైతు భరోసా కేంద్రాల్లో భూసార వరి రక్షణకు రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని తెలిపారు ఎందుకోసం పచ్చి రొట్టె ఎరువులను సాగు చేయాలని సూచించారు రైతు భరోసా కేంద్రాల్లో రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలు అందిస్తున్నారని తెలిపారు. జీలగ కేజీ రూ.44 లకు .జనము .రూ.44 పిల్లి పెసర 67 రూపాయలకే అందిస్తున్నామన్నారు. రైతులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎడగారులో పంట పొలాలన్నీ బీడుగా ఉన్నందున నీటి సాగు అవసరం అన్నారు. కార్యక్రమంలో విఏఏలు అలేఖ్య, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా కే తలమానికంగా ఖ్యాతి గాంచిన జొన్నవాడ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జనసేన పార్టీ నేత, నగరపాల సంస్థ ఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. దీనిలో భాగంగా స్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉదయం అంబలి, మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఏటా తమ కుటుంబం స్వామి వారికి పూల అలంకరణ తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి పరీక్ష కేంద్రం చీఫ్ మారెళ్ల వాసు బాబు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆరు రోజులు పాటు జరిగే ఇంటర్ పరీక్షలకు 144 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఇందుకోసం ఐదు పరీక్ష రూము లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం మొదటి సంవత్సరం మధ్యాహ్నం రెండో సంవత్సరం పరీక్షలు జరుగు తాయన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు.

నేడు తాగునీరు సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో శుక్రవారం మున్సిపాలిటీ కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా ఉండదని, కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి బ్రిడ్జి కింద తెలుగు బాప్టిస్ట్ చర్చి ఎదుట పట్టణానికి తాగు నీరు అందించే మున్సిపల్ మెయిన్ పైప్ కు లీకేజి ఏర్పడినందున యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నందున శుక్ర వారం తాగు నీరు అందించలేమని, అసౌకర్యానిక ి చింతిస్తున్నామని తెలిపారు. అందుకే ముందస్తుగా ప్రజలకు తెలియ జేస్తున్నామని తెలిపారు.


పరిశీలిస్తున్న క్లూస్‌టీం

ఉదయగిరిలో క్లూస్ టీం విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి

బాలాజీ నగర్ లోని రేకులగుంట పోలయ్య ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీం ను రంగంలోకి దింపారు. గురువారం ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి మంగళవారం క్లూస్ టీంను పిలిపిస్తామని తెలపగా అందులో భాగంగా క్లూస్ టీం ఘటన జరిగిన ప్రాంతంలో దుండగుల వేలిముద్రల సేకరణ చేపట్టారు. చోరీ జరిగిన తీరు కోల్పోయిన వస్తువులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలయ్య కుటుంబంతో ఊర్లో లేని విషయం తెలుసుకున్న వ్యక్తులు ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-మనుబోలు

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నాయని మనుబోలు బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం డేవిడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నేటి నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మనుబోలు జిల్లా పరిషత్ హై స్కూల్ లో నీ పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలకు 1030 మంది విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాయనున్నారని వివరించారు. ఇందులో ఒకటి రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వారు అన్ని సబ్జెక్టుల ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందేట్లుగా చర్యలు చేపట్టామన్నారు. అదే విధంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ పరీక్షల్లో ప్రతి విద్యార్థికి మంచి జరగాలని కోరుచున్నామని తెలిపారు.